## మంత్రి వేములకు ప్రముఖుల పరామర్శ

మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి తల్లి మంజులమ్మ ఇటీవల మృతి చెందగా ఆదివారం ఆయనను వేల్పూర్‌లోని నివాసంలో రాజ్యసభ సభ్యులు డాక్టర్ దామోదర్‌రావు, కేఆర్ సురేశ్‌రెడ్డి, లింగయ్య యాదవ్, వద్దిరాజు రవిచంద్ర, ఎంపీలు నామ నాగేశ్వర్‌రావు, శ్రీనివాస్‌రెడ్డి, ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య, ఎమ్మెల్సీ మధు, అటవీ అభివృద్ధిశాఖ చైర్మన్ ప్రతాప్ రెడ్డి, బీజేపీ రాష్ట్ర నాయకుడు పైడి రాకేశ్‌రెడ్డి, పలువురు ఉద్యోగ సంఘాల నేతలు, బంధు మిత్రులు, శ్రేయోభిలాషులు పరామర్శించారు. ఈ సందర్భంగా మంజులమ్మ చిత్రపటానికి పుష్పాంజలి ఘటించారు. ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. మంత్రి కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతి తెలిపారు. చర్చి సంఘం సభ్యులు మంజులమ్మ ఆత్మకు శాంతి చేకూరాలని ప్రత్యేక ప్రార్థనలు చేశారు.

-వేల్పూర్, అక్టోబర్ 15



## 'ప్రజల మ్యానిఫెస్టో'పై ఊరూరా సంబురాలు

ప్రజాసంక్షేమమే ధ్యేయంగా సీఎం కేసీఆర్ ఆదివారం ప్రకటించిన మ్యానిఫెస్టోపై జిల్లాలో హర్షాతిరేకాలు వ్యక్తమయ్యాయి. ఈ సందర్భంగా పలు మండలాల్లో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పటాకులు కాల్చి సంబురాలు చేసుకొన్నారు. పలు గ్రామాల్లో ర్యాలీలు నిర్వహించి మిఠాయిలు పంపిణీ చేశారు. సీఎం కేసీఆర్ చిత్రపటాలకు క్షీరాభిషేకం చేశారు. మ్యానిఫెస్టోతో బీఆర్ఎస్ గెలుపు ఖాయమని పార్టీ శ్రేణులు ఈ సందర్భంగా ధీమా వ్యక్తంచేశాయి.



డిచ్‌పల్లి మండల కేంద్రంలో తెలంగాణ తల్లి విగ్రహం వద్ద సంబురాలు చేసుకుంటున్న బీఆర్ఎస్ నాయకులు



భీమ్‌గల్‌లో సంబురాలు చేసుకుంటున్న బీఆర్ఎస్ నాయకులు



జిల్లా కేంద్రంలో సంబురాలు చేసుకుంటున్న బీఆర్ఎస్ శ్రేణులు



కోటగిరిలో పటాకులు కాల్చి సంబురాలు చేసుకుంటున్న బీఆర్ఎస్ శ్రేణులు



వేల్పూర్‌లో డ్యాన్స్ చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు



జిల్లా కేంద్రంలో మిఠాయిలు తినిపించుకుంటున్న బీఆర్ఎస్ నాయకులు



చందూర్‌లో సంబురాలు చేసుకుంటున్న బీఆర్ఎస్ నాయకులు



ముప్కాల్‌లో పటాకులు కాలుస్తున్న బీఆర్ఎస్ నాయకులు

